క్లుప్తంగా

పలువురు టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీలో చేరిక



గురజాల : తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి బుధవారం కార్యకర్తలు చేరారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలోకి చేరిన వారిలో పోట్ల అమరయ్య, ఉద్దగిరి శ్రీనివాసరావు, కాయకోకుల వెంకటేష్, బత్తుల రాజేష్, వంశీ, నవీన్, వీర్లబుర్రయ్య, పోటు శివయ్య మరొక 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కావూరి అంజిబాబు, బత్తుల తిమ్మరాజు, బత్తుల ప్రసాద్ తదితరులున్నారు.

వలంటీర్లు నిస్వార్థసేవకులు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : వలంటీర్లు నిస్వార్థసేవకులు అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడులో బుధవారం వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వలంటీర్లు సేవలు అందించారన్నారు. వలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. వలంటీర్లు సేవలు రాజకీయాలతీతంగా సేవలు అందించి అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ



కారెంపూడి : జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను కారెంపూడి గ్రామంలో జరుగుతున్న ఫీవర్ సర్వేను జిల్లా మలేరియా అధికారి కె రవీంద్ర రత్నాకర్ బుధవారం తనిఖీ చేశారు. స్థానిక సుద్దగుంతల కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది చేస్తున్న ఫీవర్ సర్వేను ఆయన పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి బి దుర్గారావు దోమలు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలను కాలనీవాసులకు వివరించారు. ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు కుట్టకుండా దోమల తెరలు వాడుకోవాలని సూచించారు. డ్రైనేజీ కాల్వలలో దోమల లార్వా నివారణకు ఏబేట్ మందును పిచికారి చేయించారు. పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్, గౌస్, మల్లయ్య పాల్గొన్నారు.

డిజిటల్ విధానంపై శిక్షణ

మాచర్ల: పట్టణంలోని మెప్మా ప్రాజెక్టు సంఘాల పూర్తిస్థాయిలో డిజిటల్ చేసి ఆడిట్ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా మెప్మా పీడీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక మెప్మా ప్రాజెక్టు కార్యాలయంలో రిసోర్సు పర్సన్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు ఆడిటర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిజిటల్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రూపుకు సంబంధించి అన్ని కార్యక్రమాలను డిజిటల్‌గా చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆడిట్‌ను డిజిటల్ చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో మెప్మా ఆర్పీలు సద్వినియోగం చేసుకుని శిక్షణ పొంది గ్రూపు సభ్యులను చైతన్య పరచి ప్రతి గ్రూపును డిజిటల్ సిస్టంలో ఆడిట్ చేయాలని కోరారు. కార్యక్రమానికి స్థానిక మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు అధ్యక్షత వహించగా, సీఓలు అంజలి, రాజశేఖర్, ఆయా వార్డు సచివాలయ పరిధిలోని ఆర్పీలు పాల్గొన్నారు.

ట్రస్టు ఆధ్వర్యంలో కల్యాణ కానుక అందజేత

పిడుగురాళ్ల: చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పటల్ ఆధ్వర్యంలో కల్యాణ కానుకను బుధవారం అందజేశారు. డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ... పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన కొమ్ము ఎజ్రా సువర్ణల కుమార్తె మర్తమ్మకు పెళ్లికానుకని అందించటం జరిగిందని తెలిపారు. ఆమెకు బంగారుపు ఉంగరంతోపాటు పట్టు చీర, సారె అందజేమాని తెలియజేశారు.

పెళ్లి కానుక ..

మాచవరం: చింతలపూడి చారిటబుల్ ట్రస్టు , పల్నాడు హాస్పటల్ (పిడుగురాళ్ల) ఆధ్వర్యములో ట్రస్టు సభ్యులు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, గుంటుపల్లి రామారావులు మండల కేంద్రమైన మాచవరంలోని ఎస్సీ కాలనీకి చెందిన నూతన వధువు మద్దు పావని మంజుకు పెళ్లి కానుక కిట్టును బుధవారం అందించారు. నూతన వధువుకు బంగారు ఉంగరంతో పాటు పట్టుచీరె, పారెను అందించి ఆశీర్వదించారు. పేదలకు తమవంతు సాయం అందించేందుకు ట్రస్టు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. పెళ్లి కానుక అందించిన ట్రస్టుకు వధువు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

అందరికి లబ్ధి చేకూరాలనే జగనన్న సురక్ష

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జూన్ 23 నుంచి జులై 23 వరకు అమలు చేస్తున్నారని, దీనిని ప్రజలు భారీ స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ వివిధ సర్టిఫికెట్లు పొందుతున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని బుధవారం 16వ సచివాలయ పరిధిలో 30,31 జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో అర్హత ఉండి కోల్పోయిన వారి కోసం తిరిగి మళ్లీ కార్యక్రమాలు నిర్వహించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. సీఎం జగన్ పేదలెవ్వరూ పథకాన్ని కోల్పోకూడదన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. నియోజకవర్గంలో 81 సచివాలయాలకు గాను 65 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని 16 సచివాలయలలో జగనన్న సురక్ష పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ, సచివాలయాల పరిధిలో 1077 అర్జీలు రాగా 1018 దరఖాస్తులను అర్హులుగా గుర్తించి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఉచితంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఎప్పుడైనా మాజీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగాయాని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో ప్రతి పథకానికి సంబంధించి కమీటీల వారు రూ. 100 వసూలు చేసి వారి పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇచ్చారన్నారు. అందుకు భిన్నంగా సచివాలయ వలంటీర్ వ్యవస్థను తెచ్చి 4లక్షల మందికి ఉపాధి కల్పించి గడప గడపకు సంక్షేమ పథకం అందిస్తున్న సీఎం జగన్‌ని చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌లు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పేద ప్రజల మన్ననలు పొందుతున్న మీకు హ్యాట్సాఫ్ అంటూ వలంటీర్లను ప్రభుత్వ విప్ పీఆర్కే అభినందించారు. ఈ సందర్భంగా 60 మందికి ధ్రువీకరణ పత్రాలను కౌన్సిలర్లు వేల్పుల విజయ మేరి గురవయ్య, తహినియత్ బేగం కరిముల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, వైస్ చైర్మన్‌లు పోలూరి నరసింహారావు, మాచర్ల చిన ఏసోబు, కౌన్సిలర్లు మదార్‌సాహెబ్, మస్తాన్, సుభాని, మందా సంతోష్, కో ఆప్షన్ మెంబర్లు అల్లి జీవన్, యాసిన్, సచివాలయ సారధి షేక్ కరిముల్లా, సచివాలయ సారథులు పాల్గొన్నారు.



జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సర్టిఫికెట్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు



కంచరగుంటలో మహిళకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న తహసీల్దార్ రమేష్ కుమార్

పశర్లపాడులో...

పశర్లపాడు(రెంటచింతల): ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించి వారికి మేలు చేయడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని పశర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా ప్రజలకు క్షేత్రస్థాయిలోనే వారికి అవసరమైన వివిధ రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందచేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. 11 రకాల సేవలను అందించి వారి సమస్యలు తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రకాల సేవలకోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులైన 152 మందికి ధ్రువీకరణ పత్రాలను అందచేశారు. కార్యక్రమలో సర్పంచ్ వట్టికుంట లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ షేక్ హాసాన్, తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు, మండల సచివాలయాల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, ఈవోపీఆర్డీ సీహెచ్ రామ చంద్రరావు, మండల యూత్ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రా రెడ్డి, మండల కోఆప్షన్ షేక్ బిక్కన్‌వలి, పార్టీ నేతలు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దుర్గి: పేద ప్రజల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడని పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. బుధవారం కంచరగుంట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పలువురు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు హాజరయ్యారు. కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ ఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి పేద వారికి మేలు చేకూర్చడానికి ఉద్దేశించిన కార్యక్రమమన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాల లబ్ధి వివరాలను వివరించారు. అధికారులు వివిధ ధృవపత్రాలకు సంబంధించి 496 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు, ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ధృవపత్రాలను పొందిన మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి జిఎల్ఎస్ గుప్తా, ఏఓ శివప్రసాద్, కంచరగుంట, నెహ్రూ నగర్ తండా, సర్పంచ్‌లు బీర్నిడి మాణిక్యారావు, ఆర్ సుబ్రహ్మణ్యం నాయక్, కంచరగుంట, ముటుకూరు 2, ఎంపీటీసీలు బొంత కృష్ణ, పసుపులేటి వెంకటరామయ్య, ఎపిఎం జి వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ఎస్ రాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, కల్లూరి రాజేష్, భాస్కర్ నాయక్, మాదాసు వాసు, కోట రాజు, అద్దూరి సాంబయ్య, మాదాసు శ్రీరామ్‌మూర్తి, కలుకూరి రామారావు, వీఆర్ఓలు సునీత, కిరణ్, సెక్రెటరీ పి శివశంకర్, ఎఈ రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

పిడుగురాళ్ల: జగనన్న సురక్షతో అర్హులైన లబ్ధిదారులందరికీ మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని సజీవరెడ్డి నగర్ 1, 2, గొల్లపల్లి డొంక, 3, 4, 5 సచివాలయ పరిధిలోని 4, 5, 6, 7 వార్డు ప్రజలకు ఎంపీడీఓ కార్యాలయంలో, 8, 10 వార్డు ప్రజలకు నారాయణ స్కూల్ వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఆధార్ నమోదు, రేషన్ కార్డు చేర్పులు, మార్పులు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా అర్హులైన వారికి ఎవరికైనా ఏవైనా సంక్షేమ పథకాలు రాలేదా అనేది కూడా గుర్తించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, పట్కటణ జెసీసీ కన్వీనర్ జూలకంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు షేక్ అబ్దుల్లా, గుర్రం అప్పిరెడ్డి, మాదాల కిరణ్, అజ్మీరా శారద, బడిగుంతల రమణ, పోలు శ్రీనివాసరెడ్డి, కుక్కమూడి సుందరరావు, పసుపులేటి ఆనంద్, కొక్కెర శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చల్లగుండ్ల స్వామి, కన్వీనర్లు ఇల్లూరి వెంకయ్య, నరేష్, సచివాలయ సిబ్బంది, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బచ్చే మేస్త్రీ, పార్టీ నాయకులు కొతారు నరసింహారావు, ఎన్‌డీఎల్, అంజనయులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో రెండవ రోజు ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు వారి గడప వద్దకు వచ్చి చేరుతాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు మొండి చెయ్యి చూపారని కానీ నేడు ఆ పరిస్థితి మాత్రం ఎక్కడా కనిపించడం లేదన్నారు.అదేవిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క విషయంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విదంగా చర్యలు చేపట్టారు. గ్రామాల్లో వలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వంటివి ఏర్పాటుచేసి ప్రజలకు పాలన చేరువచేసారన్నారు. గతంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖలకు సంబందించి ఏ పని కావాలన్నా మండల కేంద్రాలకువెళ్లి రోజు మొత్తం వృద్ధా చేసుకోవాల్సివచ్చేదని కానీ నేడు ఆ పరిస్థితి విరుద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లోనే సత్వర సేవలు పొందే విధంగా ఏర్పాట్లు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న కాలంలో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాధాన్యతనిస్తూ అధికారంలోకి వచ్చే విదంగా చూడాలన్నారు. ప్రతి ఒక్క వృద్ధులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. వారి ఆనందం కోసమే ఇంటి వద్దకే ప్రతి కార్యక్రమం చేరువ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పోట్ల సత్యనారాయణ, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, నాయకులు కావూరి అంజిబాబు, గ్రామ సర్పంచ్ బత్తుల ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బత్తుల తిమ్మరాజు, మరియదాసు,ముక్కంటం, మాడుగుల మాజీ సర్పంచ్ బండ్ల వెంకయ్య, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి కోటేశ్వరరావు, కర్రా గిరిబాబు, చలవాది నారాయణ, పి కోటిరెడ్డి పార్టీ నాయకులు తదితరులున్నారు.



వృద్ధురాలిని సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

స్పెషల్ కలెక్టర్ శ్రీ రామచంద్రమూర్తి

రెంటచింతల: ప్రత్యేక సమ్మరి రివిజన్‌లో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని స్పెషల్ కలెక్టర్ శ్రీ రామచంద్రమూర్తి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన ఒకరోజు ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఈ స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు వారి పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన కొత్తగా నమోదు కావాల్సిన ఓటర్లను నమోదు చేయాలన్నారు. మృతిచెందినవారిని, గ్రామం నుంచి శాశ్వితంగా వెళ్లినవారిని ఓటర్ల జాబితానుంచి తొలిగించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ, నూతన ఓటర్ల నమోదుపై ఎలాంటి వివక్షత చూపరాదన్నారు. ఇంటింటి సర్వే చేపట్టే సమయంలో ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఎటువంటి పొరపాట్లు, ఆరోపణలు రాకుండా ఓటర్ల నమోదు ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఉద్దేశపూర్వకంగా ఏ ఒక్కరి ఓటును జాబితానుంచి తొలిగించిన, ప్రలోభాలకు లొంగి తప్పుగా ఓటరు నమోదు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కె.పుల్లారావు, డిప్యూటీ తహసీల్దార్ జె.రాజారావు, ఆర్.ఐ డి.కాంతారావు, వీఆర్‌వోలు పల్లా రామకృష్ణ, కటికల బాలయ్య, పాపారావు, షకూర్, నాసర్‌రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, రేఖ, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్

బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

మాచర్ల: ప్రతి బూత్ లెవల్ అధికారి బాధ్యతగా విధులు నిర్వహించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని పల్నాడు డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు ఆయా ప్రాంతాల్లో జాబితా పరిశీలన, తొలగింపు, మార్పులు, చేర్పులు ప్రతి ఒక్క విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత బూత్ లెవల్ అధికారులదేనన్నారు. బుధవారం డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలు అంశాల పై పూర్తిస్థాయిలో వివరించారు. మండల తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమీషనర్ ఈవి రమణ బాబు, ఎన్నికల డిటీ బాషా పాల్గొన్నారు.

మిరప నారు పెంపకంలో మార్గదర్శకాలు పాటించాలి

ఉద్యాన శాఖ అధికారి మోహన్

కారెంపూడి: ఉద్యాన వన శాఖ సూచించిన మార్గదర్శకాల ప్రకారం మిరప, ఇతర కూరగాయల నారు పెంచి రైతులకు విక్రయించుకోవాలని నర్సరీ చట్టం 2010 నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని గురజాల ఉద్యావన శాఖ అధికారి వై మోహన్ నర్సరీల యజమానులను హెచ్చరించారు. ఆయన బుధవారం మండలంలోని పేటసన్నెగండ్ల, ఒప్పిచర్ల, పెదకొదమగుండ్ల, కారెంపూడి గ్రామాల్లో ఉన్న నర్సరీలను (షెడ్ నెట్‌లను) తనిఖీ చేశారు. అందులో పెంచుతున్న మిరప నారును పరిశీలించారు. ప్రతి నర్సరీకి రిజిస్ట్రేషన్, లైసెన్స్ తప్పని సరిగా ఉండాలన్నారు. మిరప పంట సాగుకు రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి సాగు చేస్తారని ఏ మాత్రం నారులో నాణ్యత లోపించినా విత్తనం మంచివి కాకపోయినా రైతులు నష్టపోయే పరిస్థితులు రాకుండా జాగ్రత్తగా నారు పెంచాలని అందుకు ఉద్యాన వనశాఖ నిర్దేశించిన మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం షెడ్ నెట్‌లు లేని వారికి హెచ్‌ఓ నోటీసులు జారీ చేశారు. ఉద్యాన వన క్షేత్రస్థాయి సిబ్బంది వీహెచ్ఏ షాలెం చక్రవర్తి, షేక్ రజియా, షేక్ హజారా, వెంకటేశ్వర్లునాయక్ పాల్గొన్నారు.



నర్సరీలో మిరప నారును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి మోహన్

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



గురజాల : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో 98 లక్షల వ్యయంతో మార్కెట్ యార్డు నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రాధాన్యత నిస్తూ పాలన అందించడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, నీటి వసతి వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. గతంలో ఈ రహదారిలో చినుకుపడితే చిత్తడిగా మారేదని కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు, పాదాచారులు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, నాయకుడు కావూరి అంజిబాబు, సర్పంచ్ బత్తుల ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బత్తుల తిమ్మరాజు, ముక్కంటం,వి అమరారెడ్డి, తదితరులున్నారు.

నర్సరీ యజమానులు నిబంధనలు పాటించాలి

ఉద్యాన అధికారి షేక్ నబీ రసూల్

బొల్లాపల్లి: నర్సరీ యజమానులు నర్సరీ చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉద్యాన శాఖ అధికారి షేక్ నబీ రసూల్ అన్నారు. మండలంలోని మేళ్లవాగు, రెడ్డిపాలెం పరిధిలో ఉన్న షేడ్‌నెట్ నర్సరీలను ఆయన క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నబీరసూల్ మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షేడ్ నెట్ చుట్టూ 9 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్‌తో రక్షణ కల్పించాలని, షేడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలని, నెట్‌కు గాని, ఇన్సెక్ట్ నెట్‌కు గాని కీటకాలు లోపల ప్రవేశించకుండా ఉండేందుకు నెట్‌కు ఎక్కడా రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు. మిరప విత్తనాలను పోట్రేలలో నాటి వాటిని ఎత్తయిన మడులపై అమర్చాలన్నారు. పోట్రేలలో శుద్ధి చేసిన కోకో పీట్ మాత్రమే వాడాలన్నారు. కోకో పీట్‌ను శుద్ధి చేయుటకు ఒక కేజీ ట్రికోడెర్మా విరిడి, ఒక కేజీ సూడో మోనాస్ కలపాలన్నారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన నర్సరీలు ఉన్నట్లయితే యజమానులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాణ్యమైన నారును రైతులకు అందించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రవీంద్ర, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, నర్సరీ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో కంది పంట సాగు చేయాలి

మాచవరం: కంది పంట సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులుతో పాటు, లాభాలు సాధించవచ్చని లాం ఫాం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ ఎస్. రాజమణి అన్నారు. మండలంలోని పిన్నెల్లి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కంది పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో సుమారు 25 ఎకరాల్లో ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రాలను ఎంపిక చేసి, నూతన రకాలైన ఎల్ఆర్‌జీ 133 కంది విత్తనాలను రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వాణిజ్య పంటలతో పాటు రైతులు అపరాల పంటలను సాగు చేయాలని సూచించారు. నూతన కంది రకాన్ని శాస్త్రవేత్తలు తరచూ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కంది సాగులో కలుపు నివారణకు యూపీఎల్ కంపెనీకి దోస్త్ కలుపు మందును రైతులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఏడీఏ బి.శ్రీకృష్ణదేవరాయలు, ఏఓ ఎస్.రామమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకుడు అఖిల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులకు కంది విత్తనాలను అందజేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నేడు వేమవరంలో జగనన్న సురక్ష

మాచవరం: మండలంలోని వేమవరం గ్రామ సచివాలయ పరిధిలో నేడు గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. గ్రామంలోని సచివాలయాల పరిధిలోని వలంటీర్లు చేపట్టిన ఇంటింటి సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, దరఖాస్తుదారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

తహసీల్దార్ మీసాల దానియేలు

గురజాల : ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ మీసాల దానియేలు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని రైల్వే గేటు హాల్ట్ సమీపంలో గల గురజాల గ్రామ డి.నెం 1720లో నందు య.3.76 సెంట్ల భూమి ప్రభుత్వ పొరంబోకుగా శ్మశానంగా నమోదు జరిగియున్నదని ఎవరైనా ఆక్రమించాలని చూస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్‌తో పాటు నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన్ శ్రీనివాస్ ఉన్నారు.



ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

జగనన్న సురక్షలో 392 అర్జీల పరిష్కారం



కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామ స చివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రజల నుంచి వ చ్చిన మొత్తం 392 అర్జీలను పరిష్కరించి వారి కి ధ్రువీకరణ పత్రాలు కూడా అందించడం జరిగిందని ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి తెలి పారు. మరో రెండు అర్జీలున్నాయని వాటిని 15 రోజుల వ్యవధిలో పరిష్కరించనున్నట్లు చె ప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరికెదిండ్ల రమణ కొండలు, మాజీ ఎంపీపీ పం చినవెంకటనర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్య, ఎంపీటీసీలు ఇరుకులపాయ శ్రీను. పిన్నెల్లి అనంతరామయ్య, ఇరికెదిండ్ల లాజర్, కాట శ్రీను. ఈఓపీఆర్డీ కె సత్యప్రసాద్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.